ప్రజాశక్తి

Vol. 2, no. 54

(Feb. 27, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 54

(Feb. 27, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 27—2—47 గురువారం [సంచిక 54

ఇండియాకు ప్రథమ చైనారాయబారి

నాంకింగ్, ఫిబ్రవరి 25

చైనాలో ప్రముఖ విద్యాశాస్త్రవేత్తా, రచయిత అయిన లో - చియా - టూన్ ఇండియాకు ప్రథమ చైనా రాయబారిగా నియమింప బడ్డాడు.

ప్రకాశంగారి కమిటీ కామరాజనాడార్ నిరాకరణ

మద్రాసు, ఫిబ్రవరి 26

కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీలోగల గ్రూపులను గురించి విచారించడానికై పార్టీ నాయకుడు ప్రకాశంగారు ఒక కమిటీని వేశారు. దానిలో సభ్యులైనవారు కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ నాడార్ ఒకరు. ప్రకాశంగారి ఈ ఏర్పాటును వివరిస్తూ నిరాకరిస్తూ నాడార్ ఒక లేఖ వ్రాశారు.

"మీరు నిబంధనలను దురుపయోగ పరుస్తున్నారు. మరల ఆలోచించి మీ కమిటీని ఉపసంహరించుకోండి."

ఒకే ఉద్దేశమేగాని, మార్గాలుమాత్రం రెండు

విభేదాలపేర మనమే రాజ్యం చేదాం — కన్సర్వేటివ్ ముఠా

భారత విప్లవాన్ని ఎదుర్కోలేము: పేరుకు అధికారమిచ్చి పెత్తనంచేదాం — లేబర్ ప్రభుత్వం

బ్రిటిష్ పార్లమెంటులో భారత సమస్య చర్చ

లండన్, ఫిబ్రవరి 25

ఈరోజు బ్రిటిష్ పార్లమెంటు ప్రభువుల సభలో భారత సమస్యపై చర్చ ప్రారంభమైంది. భారతదేశాన్ని వందలఏండ్లుగా పీల్చి పిప్పిచేసి, ఇంకా తనివితీరని బ్రిటిష్ అభివృద్ధి నిరోధకవర్గాలు, అట్లీ ఏదో భారతదేశానికి స్వతంత్ర మిచ్చివేసినట్టుగా అందోళన చేయడం, మైనారిటీల, సంస్థానాధిపతుల రక్షణంతా తమ నెత్తిపైనున్నదని పెడబొబ్బలు పెట్టడం మామూలయిపోయింది. అసలు కన్సర్వేటివ్‌లు ఏమన్నా, అట్లీ మనకు ఒలకబోసిందేమీలేదు. ఇంకా దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే అతని ప్రయత్నం. ఈచర్చలలో ఈ సంగతి స్పష్టంగానే కనబడుతుంది.

కన్సర్వేటివ్‌ల తీర్మానం

కన్సర్వేటివ్‌ల పక్షంగా లార్డు టెంపుల్ వుడ్ (వెనుకటి సర్ శామ్యూల్ హోర్) ఒక తీర్మానం ప్రతిపాదించాడు. మైనారిటీలకు రక్షణలు కల్పించకుండ భారతీయులకు అధికార మప్పగించడం శాంతి భంగకరమని అందులో ఉంది. ఆ తీర్మానంపై టెంపుల్ వుడ్ ఇలా ఉపన్యసించాడు:

"ఇన్నాళ్ళవరకూ భారత సమస్యపై బ్రిటన్‌లో అన్నిపక్షాలూ ఏకంగా ఉంటూ వచ్చాయి. ఆ ఐక్యత ఈనాడు అధికారం అప్పగింతకు ఒక తేదీ నిర్ణయించడంతో అదృశ్యమయింది. ఈ ఐక్యతను భంగపరిచింది ప్రభుత్వమేగాని మేముకాదు. ఈ తేదీ నియామకంవల్ల భారతదేశంలో వివిధపక్షాల సమాధానం ఏర్పడదు. ఎవరి మట్టుకు వారు అధికారానికి రావాలని చూస్తారు. దేశాన్ని విభజించడమే ప్రభుత్వోద్దేశ మయితే, అందుకు ఈపద్ధతి బాగులేదు.

బ్రిటనే భారతీయైక్యత నిలుపగలదట

"భారతదేశంలో బ్రిటన్ పలుకుబడి ఉంటేనే ఐక్యత ఉంటుంది. బ్రిటన్ పోతే ఐక్యత మాయమవుతుంది. కాబట్టి మనం ఉండాలని నేననడంలేదు. కాని జరిగే విభజనేదో ఒక పద్ధతిమీద జరగాలంటాను. ఈ బ్రిటిష్‌ప్రభుత్వ ప్రకటన భారత విభజనకే దారితీస్తుంది.

"ప్రభుత్వాన్ని నేనీ క్రిందిప్రశ్న లడుగుతున్నాను: రాజ్యాంగచట్టం ఎలా నిర్మిస్తారు? మీరు చేయదలచుకొన్న చట్టమేమిటి? ఒకే భారత రాజ్యాంగసభలో అందరికీ అనుమతమైన రాజ్యాంగచట్టం తయారుకాకపోతే మీరేంచేస్తారు? అధికారాన్ని మీరు ఎవ్వరికి అప్పగిస్తారు? మన ఉద్యోగస్థులగతి, సంస్థానాధీశులగతి ఏమవుతుంది? మనం లేకపోతే వారికి ఆధార మెవ్వరుంటారు?"

సంస్థానాధిపతుల గతేమిటని ఆందోళన

"సంస్థానాధిపతులు మనకెంతో సాయపడ్డారు. వారి గతేమిటి? అధికారం మార్పు జరిగే కాలంలో వైస్రాయి మంత్రుల సంఘాలతో నడపవలసి వస్తుంది. అప్పుడు సంస్థానాధిపతులు తాము రాయబారాలు నడపవలసిన ఈ సమయంలో దుర్బల పడుతారు. సంస్థానాధిపతులకుకూడ అధికారం అప్పజెపితే కాని వారికి బలం చేకూరదు.

"ఇతర అధికారం మార్పుకు ఈ వ్యవధి చాలదు. ఈ విషయంలో ప్రభుత్వంతో మేం సహకరించము."

కన్సర్వేటివ్‌లు ఇతరమార్గాన్ని సూచించడంలేదని లిబరల్‌పార్టీ

తర్వాత లిబరల్‌పార్టీ నాయకుడు లార్డు శామ్యూల్ కన్సర్వేటివ్‌ల తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఇలా అన్నారు:

"ప్రభుత్వ ప్రకటనను కన్సర్వేటివ్‌లు ఖండిస్తున్నారుగాని, తామింకో మార్గమేదీ సూచించడంలేదు. భారత దేశంలో శాంతికోసం బ్రిటిష్‌సేన ఎప్పుడూ ఉండాలా?

"చర్చిల్ అట్లాంటిక్ ప్రణాళిక ముగించుటూనే ఇదిఇండియాకు అనువర్తించదనిప్రకటించాడు. ఇందుతో భారతీయులు, మిగతా ప్రపంచమూ విస్తుపోయారు. ఇప్పుడాయన ప్రతిపక్షానికి నాయకత్వం వహించాడు.

"ఇలాంటివారి విధానమే అమెరికాను పోగొట్టింది. ఐర్లాండుతో తగాదా తెచ్చింది. ఇప్పుడు ఇండియా విషయంలోను అలాగే వీరుప్రవర్తిస్తున్నారు" అని, తర్వాత లీగును కాంగ్రెసునుకూడ అడ్డుపడుతున్నవన్నారు. ప్రజాతంత్రపద్ధతి, రాజ్యాంగచట్టనిర్మాణాలలో భారత నాయకులకు అనుభవం లేదంటూ తన అజ్ఞానం వెల్లడించాడు. ఈ కన్సర్వేటివ్ తీర్మానాన్ని తాము బలపర్చడం లేదని చెప్పాడు.

లారెన్సు ప్రకటన

తర్వాత ఇండియా మంత్రి లారెన్సు మాట్లాడుతూ వేవెల్‌ను అభినందించి యిలా అన్నాడు:

"మనం పురోగమించాలంటే ఎక్కువగా భారతదేశంలోని పార్టీలసహకార సద్భావాల మీదఆధారపడాలి. లేదావారినెదుర్కొని తిరిగి అరెస్టులు, శిక్షలు, విచారణ లేకుండా ఖైదు చేయడం మొదలు పెట్టాలి. దినదినాభివృద్ధి చెందుతూన్నభారత ప్రజాసంఘటనను ప్రత్యక్షంగా ఎదుర్కొనాలి. బ్రిటిష్‌రాజ్యంలో పాత పద్ధతిని నెలకొల్పాలంటే పదిపదిహేనేళ్ళుమన ముండాలి. కాని ఇది సరికాదనే మేము నిర్ణయించాము.

విప్లవపరిస్థితికి భయపడే బ్రిటన్ కపటనాటకానికి దిగింది

లారెన్సు తామిప్పుడునిర్బంధ విధానం అవలంబించక, కపట రాయబారాలకు ఎందుకు దిగాడో చెప్పక తప్పలేదు: "మేము ఇండియాకువెళ్ళగానే అతివిషమ పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెసులో తీవ్ర విప్లవవాదు లెంగిపోతున్నవి. సంపూర్ణ స్వతంత్రాన్ని తీవ్ర విప్లవపద్ధతులతో సాధించాలనే ధోరణి ఎక్కువగా కనిపించింది. అందువల్ల బ్రిటిషు ప్రభుత్వం ముందుకుపోవాలా, వెనక్కు పోవాలా అని ఆలోచించాము."

అంటే ఆ విప్లవభావాన్ని ఎదుర్కొంటే తాము నామరూపాలు లేకుండా పోతామని తెలుసుకొని, ఆర్థిక సైనిక పెత్తనం నిలుపుకునేందుకు స్వరాజ్యమిస్తామంటూరాయబారాలకు దిగామని సూచించక తప్పలేదు. "మేమేమీ చేయలేకపోయినా మనమీదున్న అనుమానాన్ని పోగొట్టగలిగామన్నారు. ఈతీవ్రపరిస్థితి మూలంగానే మేము ఫిబ్రవరి 20 ప్రకటన చేశామన్నారు.

దురుద్దేశాలు బయటపడతాయని లారెన్సు అస్పష్ట ప్రకటనలు

"టెంపుల్‌వుడ్ ఇప్పుడు బ్రిటిష్ ప్రభుత్వ కార్యక్రమం గూర్చి అడిగాడు. వాటికి నేనిప్పుడు బదులుచెప్పలేను. మా ప్రకటన ఫలితంచూచిన తర్వాతగాని నేనేమీచెప్పలేను. దీనివల్ల ఫలితంలేక పోతే మనం మరో కార్యక్రమానికి దిగాలి"

టెంపుల్‌వుడ్ బదులు చెప్పితీరాలని మధ్యలో ప్రశ్నించగా రోగి రోగం చూచిగాని మందివ్వలేనని లారెన్సు తప్పించుకున్నాడు. ఇప్పుడున్న రోగానికి మందిచ్చామని, దాని ఫలితంచూచి మరీ మందిస్తామంటున్నాడు ఈ సామ్రాజ్యవాద డాక్టరు. ఇంకా లారెన్సు ఇలా అన్నాడు.

"సంస్థానాల విషయంలో ఏంచేస్తామో స్పష్టంగా చెప్పలేము. పరివర్తనదశలో కొంత మార్పులు తప్పవు. ఇప్పుడు నన్నారకే అడ్డు ప్రశ్నలు వేయకండి. ఇలాంటి సున్నితమైన అంశాలకు సమాధానమివ్వడం తెలివైన పనికాదు" అని తన కపటనీతిని వెళ్ళగ్రక్కాడు. ఇంకా లారెన్సు ఇలా అన్నాడు.

మైనారిటీల రక్షణకు ప్రధాన పార్టీలే అవకాశం కల్పించాలి

"మైనారిటీల విషయంలో ప్రధాన పార్టీలు సంపూర్ణ రక్షణలిస్తామని ప్రకటించారు. రాజ్యాంగసభ ప్రధాన తీర్మానంలోను యీ సంగతి ఉన్నది. రాజ్యాంగచట్టంలో ఎన్ని రక్షణలున్నా, మనం విడిచివచ్చాక మైనారిటీలు భారత రాజకీయవేత్తలపై ఆధారపడక తప్పదు. ఇక కాలవ్యవధి విషయం. మనము ఎన్నాళ్ళో కాలం గడుపుతూ కూర్చోలేము.

"ఈ విషయంలో భారతదేశంలోని బాధ్యతగల అధికారులు మాకిచ్చిన సలహా ఏమంటే 1948 తర్వాత ఇప్పుడున్న పద్ధతిలో బ్రిటిష్‌పాలన సాధ్యంకాదు అని. ఇంక కొంత ఆలస్యంగా తేదీని నిర్ణయిస్తే భారత పార్టీలలో మానసిక పరివర్తనకు అవకాశముండదు. ఈకాలవ్యవధిదాటకపోయి అప్పటికి సమాధానం కుదరకపోతే ప్రొవిన్షియల్ ప్రభుత్వాన్ని ఏర్పరచి తర్వాతవని వారికి వదిలివేస్తాము."

తర్వాత భారత నాయకులు బ్రిటిష్ ప్రకటనకు ఆమోదం సూచించారన్నారు లోపాలు సవాలు ప్రకటనను ఉదహరించాడు.

"భారతదేశం కామన్వెల్తులో ఉన్నా లేకున్నా పరస్పర సహకారానికి కావలసినంత అవకాశమున్నది.

కన్సర్వేటివ్‌లకు లారెన్సువిజ్ఞప్తి

"మీరు జాగ్రత్తగా మాట్లాడాలి. ఈచర్చ ప్రతిమాటా ఇండియా పత్రికలకు వెడుతుంది. వాటికి అపార్థాలు ఏర్పడతాయి. మీరు ఈ తీర్మానంపై ఓటు తీసుకోవాలని పట్టుబట్టకండి" అని కన్సర్వేటివ్‌లకు విజ్ఞప్తి చేసి లారెన్సు ముగించాడు.

(మిగతా 4 వ పేజీలో)

అల్ప సంఖ్యాకులకు న్యాయం కలిగిస్తాం

లీగ్ ఆశయాలపై జిన్నా ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 26

బొంబాయి వెళ్ళేముందు అఖిలభారత ముస్లింలీగ్ అధ్యక్షుడు జిన్నా అల్ప సంఖ్యాకుల విషయమై లీగ్ అవలంబించే నీతిని గురించి ఈ విధంగా వివరించాడు:

"ఏ మతానికి చెందిన అల్పసంఖ్యాకుల విషయంలోనైనా లీగ్ న్యాయంగాను, మర్యాద పూర్వకంగాను వ్యవహరిస్తుంది. సింధులో మేము ఇదే విధానాన్ని అవలంబిస్తున్నాం.

"కాని, దురదృష్టవశాత్తుహిందూదృక్పథం మాతో కలిసి రావడంలేదు. వారు ముస్లిం లీగ్‌యొక్క, లీగ్ ప్రభుత్వాంయొక్క విధానాలను పనికట్టుకొని తప్పుగా చిత్రించడానికి పూనుకున్నట్లు పనిచేస్తున్నారు.

"ప్రస్తుత రాజ్యాంగ విధానంలోకూడా సాధ్యమైనంత ఎక్కువగా ప్రజలకు ఉపయోగపడాలని ప్రయత్నిస్తూన్న లీగ్ ప్రభుత్వాన్ని ఈ చర్యలు ఇబ్బంది పెడుతున్నాయి.

"ముస్లింలీగ్‌పార్టీవారూ, మంత్రివర్గమూ కూడా సింధుప్రజలయెడ తమ బాధ్యతలను సముచితంగా నిర్వహించాలి. అల్పసంఖ్యాకులయిన హిందువులు, ఇతరులు బాధ్యతతో వ్యవహరించి త్వరలోనే రాష్ట్రంలో తగు ప్రయోజనాలను సాధిస్తారని నా విశ్వాసం."

అట్లీ ప్రకటన స్వాతంత్ర్య ప్రదానం కాదు

పామీదత్తు నిశితవిమర్శ

లండన్, ఫిబ్రవరి 23

భారతదేశాన్ని గురించి అట్లీ ప్రకటనను గురించి బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీనాయకుడు కామ్రేడ్ రజనీ పామీదత్తు పత్రికా విలేకరులతో ఇలా అన్నాడు:

"అట్లీ ప్రకటనను 1948 నాటికి భారతదేశానికి పూర్తి స్వాతంత్ర్యం యిచ్చేస్తామనే వాగ్దానంగా చాలమంది వ్యాఖ్యానించారు. అలాంటిదేదీ కాదది. భారతదేశంనుండి బ్రిటన్ తొలగిపోయే ప్లానుకాదది. ఈ ప్రకటన, 'విభజించి పాలించు' అనే వెనుకటి సామ్రాజ్యవాద విధానాన్ని కొనసాగిస్తూ వుంది.

"లోగడ బ్రిటిషు ప్రణాళికను ప్రకటించినప్పుడు నేను ఇండియాలో వున్నాను. ఆ ప్రణాళిక ఏమాత్రం ఆచరణయోగ్యం కాదనీ, ఇండియాలోని రాజకీయ, మతవిభేదాలను ఇంకా తీవ్రం చేస్తూందనీ నేను అనాడే స్పష్టంగా తెలిపాను. దాని ఫలితంగా ప్రస్తుత ప్రతిష్టంభన తొలగదు సరికదా, కొత్త ప్రతిష్టంభన లేర్పడతాయనీ, వాటి ననకాశంగా తీసుకొని బ్రిటిష్ ప్రభుత్వం ఇంకా ఎక్కువగా జోక్యంకలిగించుకుంటూ, తన ఇష్టంవచ్చిన నిర్ణయాలను ఇండియాపై రుద్ద ప్రయత్నిస్తుందని కూడా తెలిపాను. ఇదే ఇప్పుడు జరిగింది.

"బ్రిటిష్ ప్రభుత్వపు కొత్తప్రకటన [illegible] బరిలో జరిగిన లండన్ సంప్రదింపుల్లో [illegible] బయటపడ్డాయి. ఇండియాలో ఎలాంటి [illegible] పత ఉండాలి అనే విషయాన్ని [illegible] అధికారం తనకే ఉండాలని బ్రిటిష్ [illegible] ఆ సంప్రదింపుల్లోనే స్పష్టంగా [illegible] ఇప్పుడేర్పడిన రాజ్యాంగసభ [illegible] స్వతంత్రం ఉండా అన్న ప్రశ్నకు [illegible] చెప్ప నిరాకరించింది.

కూప్లెండు ప్లానును అమలు జరపడమే ఇది

"అట్లీ ప్రకటనతో బ్రిటిష్ [illegible] అంతకన్నా మరికొంచెం ముందుకు పోగింది. వచ్చే 16 మాసాల్లో బ్రిటిష్ ఆదేశం ననుసరించిన రాజ్యాంగ ప్రణాళిక తయారుకావాలి. లేకపోతే భారతదేశ విభజనకు బ్రిటన్ పూనుకుంటుంది. భారతదేశ విభజనవాదులకిది మంచి ప్రోత్సాహం. కాంగ్రెసు-లీగులకు అంగీకారమైన రాజ్యాంగం కుదిరితే కుదురుతుంది. లేకపోయినా విభజనను బ్రిటన్ ఒప్పుకుంది. కాబట్టి సరసాలేదు అని లీగువారు మరింత బిర్రబిగిసి కూర్చోడానికిది అవకాశమిస్తూంది. ఈ విధంగా కూప్లెండు ప్లానును బ్రిటిష్ ప్రభుత్వం అక్షరాల అమలుజరుపుతూంది.

"కాంగ్రెస్, లీగులకు అంగీకారమైన రాజ్యాంగ ప్రణాళిక తయారు కాకపోతే కేంద్రప్రభుత్వానికి అధికారంఅప్పగించడమా లేక రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించడమా అనేది ఆలోచిస్తామని అట్లీప్రకటన తెలిపింది. అంటే ఇప్పుడున్న సంస్థానాలు, సంస్థానాధిపతులను ఇలావుండనేకాకుండా, భారతదేశాన్ని ముక్కచెక్కలుచేసి అనేక కొత్త రాజ్యాలను సృష్టించడానికి బ్రిటన్ నిశ్చయించుకొంది. ఇండియాను శాశ్వతంగా తన కాలిక్రింద తొక్కిఉంచడంకోసం ఈ కొత్త ప్లానును కొనసాగింప చేయడానికే మౌంటుబాటన్ కొత్త వైస్రాయిగ వెళ్తున్నాడు.

"బ్రిటిష్ ప్రణాళిక భారత స్వాతంత్ర్య సాధనకు బాట అని అనుకొన్న జాతీయ నాయకుల భ్రమలను అట్లీ ప్రకటన పూర్తిగా తొలగించగలదని ఆశిస్తున్నాను."

బ్రిటిష్ అధీన జర్మనీలో పెద్ద నాజీ కుట్ర

హేర్‌ఫోర్డు, ఫిబ్రవరి 24

జర్మనీలోని బ్రిటిష్ అధీన మండలంలో ఒక పెద్ద నాజీకుట్ర బయటపడింది. బ్రిటిష్, అమెరికన్ సైనికులు నాజీల రహస్య ప్రదేశాలపై మొన్నరాత్రి పెద్దఎత్తున దాడిచేసి చాలమంది ముఖ్యులను పట్టుకున్నారు. ఈ దాడి ఈ వేళ ఇంకా సాగుతూంది.

సోవియటుపై యుద్ధానికి యూరప్ దేశాలను సమీకరించడమే తమ ముఖ్య ఆశయమని ఈ కుట్రదారుల రహస్య పత్రాలు స్పష్టంచేస్తున్నాయి.

"జర్మనీని బలమైన మిలిటరీ రాజ్యంగా తిరిగినిర్మించడానికి ఒప్పుకోవాలని, లేకపోతే విషవాయువులను వ్యాపింపజేసే క్రిములను ప్రయోగిస్తామని వీరుతయారుచేసిన కొన్ని పత్రాలు బ్రిటన్, అమెరికాలను బెదరిస్తున్నాయి.

ప్రజాశక్తి

ఫిబ్రవరి 27 : గురువారం

...ంతిరక్షణ బిల్లు'కు ...గా ముతా సమర్థన

...ను ప్రభుత్వం ప్రకటించిన ప్రజా... బిల్లును సమర్థిస్తూ కాంగ్రెసువాదు... కాంగ్రెసేతర పార్టీల స్వార్థ రాజ...ధికార వ్యామోహంలో పడవలదని ...ంచినారు." ఇది అర్డినెన్సు కంటె ...గా వున్న "శాంతిరక్షణ బిల్లు"ను ... ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం ...ంద్రిలో సమావేశమై చేసిన తీర్మాన... వ తేదీ 'ఆంధ్రప్రభ'లో ప్రచురింప...మైనది.

...స్వామికత్వానికి సామాన్య పౌర...లకు వ్యతిరేకమైన ఈ బిల్లు కాంగ్రెసు... నే రాష్ట్రవ్యాపితమైన నిరసనకు ...ది.

...షణకు పేరుపొందిన వరాన్నభుక్కు...ందారులు, పెట్టుబడిదారులు, వారి ...న అధికార్లూ, బ్లాకు మార్కెటు ... తెల్లసామ్రాజ్యవాదులు మాత్రం ఈ ...ప్పిన ప్రజానాయకుడు ప్రకాశంగారికి ...లందజేశారు.

...స్వామికత్వమే ప్రాతిపదికగా ...ను సంస్థకూడ ఇట్టి ప్రజా... చట్టాలను బలపరచడం ...ఉంది.

...ందారీ భూములను అక్రమంగా ...ంగా కమ్యూనిస్టుల ప్రోత్సాహంతో ... ఆక్రమించుకుంటున్నారనీ, మిల్లు ...ర్మికులను ప్రోత్సహిస్తూ పనిచేయ... ప్రతికక్షులను హింసిస్తున్నారనీ, ...దకాన్ని అరికట్టడానికి అర్డినెన్సు ...మైనదనీ ప్రధాని ప్రకటించాడు. కాని ...కంలో వచ్చిన జమీందారీ, రైతు ...న్నటికీ జమీందారీలు చేస్తున్న దౌర్జ...న్యాలను స్థానిక కాంగ్రెసు సంస్థలు ... ప్రకటించాయి.

...పల్లి జమీందారుకు రైతులకున్న తగ...దా గురించి కృష్ణాజిల్లా కాంగ్రెసు ఉప...సంఘం ఒక నివేదికను తయారుచేశారు. ...ఏ భూములపై జమీందారు ...ఆక్రమణను, సాముదాయక ...యాన్ని అపందిగ్ధంగా ఖండిం...చి, రివిన్యూ ఉద్యోగులు జమీం...దారీగా నిలవడాన్ని నిరసించారు. ...రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులైన ...పల్లి జమీందారీలో రైతుల ...ంగా ఉందని వ్రాశారు. జమీం... దౌష్ట్యాలయెడ రివిన్యూశాఖ ...ళ్ళు మూసుకొనివుంది" అని ...అలాగే కలవంపల్లి, కానూరు ...మొదలైనచోట్ల జమీందారీ ... స్థానిక కాంగ్రెసు సంఘాలు ...ఖండించాయి.

...గ్రెసు సంఘం కూడ "జమీం...దార్లు రాక్షసులై రైతుల స్వాధీనంలో ...లను దౌర్జన్యంగా స్వాధీనం ...కి ప్రయత్నిస్తున్నందువల్లనే ఈ ...తలెత్తుతున్నాయని ఈ కమిటీ ...భావిస్తున్నది.

...రైతు రక్షణ చట్టం రైతులకు ...రక్షణ కలిగించలేకపోయింది. ...ధికారాధికార్ల మద్దతుతో రైతు...లలోకి రానీయక అక్రమాలు, ... దౌర్జన్యాలు సాగిస్తున్నారు. ... అరెస్టులు క్రిమినల్ కేసులు ...యి." అని తీర్మానించింది.

...ారిశ్రామిక సమ్మెలకు మూల... కమ్యూనిస్టుల ప్రోత్సాహం కాదనీ, ...తరం మరింత దుర్భరమైన జీవిత ...కారణమనీ ప్రతి పెద్దమనిషీ ...న్న విషయమే. కోయంబత్తూరు ...కుల సమ్మెను తమిళనాడు కాం...గ్రెసే బలపరచిన విషయం ...లిగినదే.

...ప్రజా జీవితాన్ని దుష్ప్రహంచేసే ...ంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం ...బలపరచింది. ఈ బిల్లును కాం...లెవరూ విమర్శించరాదని ...ఆజ్ఞ పెట్టింది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఆర్డినెన్సు సమర్థన

రాజమండ్రి, ఫిబ్రవరి 23

ఈ నెల 17 వ తేదీన రాజమండ్రిలో మద్రాసు ప్రధాని ప్రకాశంగారిపై శాసన సభ్యులు కొందరు ప్రకటించిన విశ్వాస రాహిత్య తీర్మానమును చర్చించుటకు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది.

సమావేశానికి ఆచార్య రంగా అధ్యక్షత వహించారు.

సమావేశంలో మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన ఆర్డినెన్సును సమర్థిస్తూ, కాంగ్రెసు వాదులెవ్వరూ కాంగ్రెసేతర పార్టీల స్వార్థ రాజకీయ ప్రచార వ్యామోహంలో పడవలదని హెచ్చరించారు.

కాంగ్రెసువాదులపై ప్రబలుతున్న అవినీతి నిందలు దుర్భరంగా ఉన్నవని అభిప్రాయ పడుతూ, కాంగ్రెసువాదులలో ప్రబలుతున్న అవినీతిని అరికట్టుటకు గట్టి చర్యలు తీసుకొనడానికి నిర్ణయించారు.

ఆర్డినెన్సు వల్ల సమస్యలు చక్కబడవు

నాడార్ ప్రకటన

కుంభకోణం, ఫిబ్రవరి 23

కుంభకోణం పట్టణ కాంగ్రెసు అధ్వర్యాన ఏర్పాటుచేయబడిన స్వదేశీ ఎగ్జిబిషన్‌ను తమిళనాడు కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు శ్రీ కామరాజనాడార్ ప్రారంభించుతూ ఇలా ఉపన్యసించారు :

ప్రజలు గుడ్డలు లేక నానా యాతనలు అనుభవిస్తుంటే తగినంత నరుకునూలు బట్టన్నా సరఫరాచేయకుండా బట్టలమిల్లులను నిషేధించడం ఏమంత సబబు? మద్యపాన నిషేధం జయప్రదం చేయడానికి ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపలేకపోయింది. రైతులూ-మిరాసీదారుల తగాదాలను ప్రభుత్వం పరిష్కరించలేక పోయింది.

ప్రజలను ఎదుర్కొనే క్లిష్టపరిస్థితులను పరిష్కరించడానికి ఆర్డినెన్సులు సాధనాలు గావని మన మద్రాసు ప్రభుత్వం తెలుసుకోలేక పోయింది.

'మలబారులో స్త్రీల మానానికి భద్రతలేదు'

కాంగ్రెస్ శాసనసభ్యులు వెంటనేకలుగజేసుకోవాలని కామ్రేడ్ పిల్లలమర్రి

బెజవాడ, ఫిబ్రవరి 26

కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు యం. యల్. ఏ. యిలా పత్రికా ప్రకటన చేస్తున్నారు.

మలబారు పరిస్థితులు రోజురోజుకు మరింత తీవ్రతర మగుతున్నాయి.

మలబారులో జరుగుతున్న అత్యాచారాలను తెలుసుకుంటే యీ ఆర్డినెన్సు శాంతి భద్రతలను నెలకొల్పుతున్నదో విచ్ఛిన్నం చేస్తున్నదో బోధపడుతుంది. పత్రికా ప్రకటనలను బట్టి మలబారులో కాంగ్రెస్‌రాజ్యం స్థానే మలబారు స్పెషల్ పోలీసు రాక్షస రాజ్యం యేర్పడినదని తేటతెల్లమవుతుంది. కమ్యూనిస్టు పత్రికయేకాక కాంగ్రెస్ పత్రిక యగు "మాతృభూమి" కూడ యీ దురాగతాలను ప్రకటించుతున్నది.

ఈ నెల 13 వ తేదీన కందక్కూరులో (గ్రామం) ఈ మలబారు స్పెషల్ పోలీసులు గూండాల సహాయంతో ఒకరి యింటిలో పురుషులు లేకుండాచూచి ఇంటిలోప్రవేశించి స్త్రీలను నోటిలో గుడ్డలుకుక్కి బలాత్కరించారు.

ఈ రాక్షసులే కాంజి, కొరంబాలో శేంప్పన్ మొదలైనవారిని అరెస్టుచేసి, స్థానిక జిమ్మీ యింటికి తీసుకొనివెళ్ళి కొట్టారు.

ఈ నెల 10 వ తేదీన యీ ఆర్డినెన్సును ఆధారంగా చేసుకొని యిండ్లలో ప్రవేశించి చిన్నపిల్లల దగ్గరనుండి, తలుపులు, ద్వార బంధాలు కూడ దోచుకొని పోయినారు.

ఈ దురాగతాలు కాంగ్రెస్ మంత్రివర్గ హయాంలో వేటగుతున్నాయి. ఆర్డినెన్సును ప్రజల శ్రేయస్సుకై చేశామని కాంగ్రెస్‌పార్టీ, కాంగ్రెసు మంత్రివర్గం వెల్లడిచేశారు. శాంతి భద్రతలమాట అటుంచి, స్త్రీలమానానికికూడా భద్రతలేకుండా పనికూనలకు గంజిపోసుకునేందుకైనా అవకాశం లేకుండాచేస్తున్నది.

లంచగొండి లంచంతిన్నానని చెపుతాడా? స్త్రీల చెరచ పూనుకొన్నపీచులు తమ తప్పిదాన్ని అంగీకరించుతారా? దొంగతనదొంగతనాన్నంగీకరించుతాడా? ఈ నీచులు ఎర్రటోపీధరించినా, తెల్లటోపీలు ధరించినా వీరి సహజబుద్ధి మారదు. పోలీసు రిపోర్టులు, యీ పోలీసులో ఇలాంటి అత్యాచారాలు జరుగుతున్నాయని చెప్పవు. కాంగ్రెసు మంత్రివర్గానికి యీ పోలీసులు కాళ్ళు, కళ్ళు.

శాసనసభాసభ్యులుకూడ ఈ ఆర్డినెన్సు పాలన స్త్రీలను చెరచడందాకా పోయిందని వార్తలు వస్తున్నప్పుడు, చేతులు జోడించుకొని తమ మేధాశక్తిని, వివేకతను ఇతరులకు తాకట్టుపెట్టుకుంటారా? శాసనసభా సభ్యులు వెంటనే కదలాలి. ఈ రిపోర్టు నిజానిజాలనైనా తెలుసుకొనుటకు పూనుకొనుటవారికి ధర్మం. పార్టీక్రమశిక్షణ పేరుచెప్పి యీ రాక్షసకృత్యాలను అరికట్ట ప్రయత్నించకుండా వుండడం ప్రజలకుద్రోహంచేయడమే.

'జన్మభూమి'కి నైజాం డబ్బు!

ఎంత ముట్టిందో ఆంధ్ర ప్రజలు అడగాలి!

డబ్బు మహాచెడ్డది. చేతిలో డబ్బువరుకుండంటే, నోటిలో మాట బయటపడక తప్పదు. దాని ప్రయోజనాల గురించి మన వాళ్ళు "ధనం మూల మిదం జగత్" అనీ, తెల్లవాళ్ళు "మనీమేక్స్ మెనీ థింగ్స్" అనీ, ఎప్పటినుంచో చెపుతూనే వున్నారు.

మనుష్యుల్లో వున్న యీలోపాన్ని మనం అర్థం చేసుకోవచ్చు. కాని, డబ్బుకోసం కక్కుర్తిపడి, ఏ గడ్డి కరవటానికైనా తయారయ్యే మహావీరుల్ని చూస్తేమాత్రం ఆశ్చర్య మేస్తుంది. అందులోనూ జాతీయ వాదులమనీ, దేశభక్తులంతా మా సొమ్మేననీ, ఊపిరి సలపకుండా శ్రీరంగనీతులు వల్లిస్తున్న యీ ఆషాఢభూతులు మనకు దిగ్భ్రమను కూడ కల్గిస్తున్నారు.

ఇదంతా ఎందుకంటారా? చూడండి: ఈ నెల 19 వ తేదీ "జన్మభూమి" పత్రిక — మీకే అర్థమవుతుంది.

నాలుగోపేజీ తియ్యండి. మహాఘనత వహించిన నైజాంపాదుషా బహద్దర్ వారి మధాదవళ సౌధ రాజంబులు కన్నులపండువుగా కనిపిస్తాయి. "ప్రజాసేవయే తన ఆశయముగా పెట్టుకొన్న" మంత్రివరేణ్యులు సర్ మీర్జా యిస్మాయిల్‌గారు కనిపిస్తారు.

ఇక ఏడోపేజీ తిప్పండి. మ. ఘ. వ. నైజాంపాదుషావారి ధర్మరాజ్యంలో తండోపతండాలుగా ఎన్నికలలో పాల్గొనడానికి వెళుతున్న ప్రజానీకం; వారి ఆర్తత్రాణ పరాయణత్వాన్ని ప్రకటించే కుష్ఠురోగనివారణ మందిరం, ఆ విద్యాలోజాని కళాశాలలో ఏకాగ్ర చిత్తంతో గ్రంథపారాయణ చేస్తున్న విద్యార్థి సముదాయం; ఆ శాత్రవ భయంకరుని శౌర్య గాంభీర్య విక్రమాదులను ప్రదర్శించే గుల్బర్గా రాయచూర్ దుర్గాలు; హైదరాబాదు శాసనసభాధ్యక్షులూ, నైజాం పాదదాసులూ అయిన మొయిన్ నవాజ్ జంగ్ బహద్దర్‌వారి దివ్యసుందరవిగ్రహం; యింకా వారి మతసహనాన్ని ప్రదర్శించే హిందూ దేవాలయ చిత్రాలూ; (6వ పేజీ)

"నైజాం రాజ్యంవేసిన ముందడుగు" "నైజాంలో ఎన్నికలు" అనే వ్యాసాలు కూడా యీ పేజీలను అలంకరిస్తున్నాయి. అందులో—

"ప్రజలు సక్రమంగా చూపిన వుత్సాహాన్నిబట్టి అది వొక పండగ దినంగా తోచింది. తమ చరిత్రలో నీమారంభంగా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొంటున్నారా అన్నంత సంతృప్తిని చూపారు"

నైజాం ప్రభువరేణ్యుల రామరాజ్యంలో ధర్మదేవత నాలుగుపాదాలతో నడుస్తున్న ఒయ్యారాన్ని తిలకించి తరించండి!

'జన్మభూమి'లో ప్రభువరేణ్యుల కృపాకటాక్షంవల్ల సంపాదించబడిన రెండు అర పేజీల అడ్వర్‌టైజుమెంట్లుకూడా చూడండి. అయితే దీని రహస్యమేమిటి, కింకం "పాకిస్తాన్" పత్రిక (ఫిబ్రవరి 23) లో యీ విధంగా వుంది;

"హైద్రాబాదు ప్రత్యేక సంచిక ప్రచురిద్దామని 16 వ తేదీనే సంకల్పించాము. నైజాం ప్రభుత్వ ప్రచారక ఉద్యోగి ఆ సందర్భమైన బ్లాకులు "జన్మభూమి" వారికి పంపుతూ, వారి పని పూర్తి అయాక మాకివ్వమన్నారు. "జన్మభూమి" వారిని నమ్మి అన్ని యేర్పాట్లుచేసి వారి చుట్టూ నాలుగురోజులు తిరిగినా ఇదిగో, అదిగో అని కాలక్షేపమే గాని పనిజరగలేదు. అని సరిగదా, యీ అవాంతరంవల్ల మామూలు పత్రిక ఆలస్యమైంది. సోదర పత్రికలతో యింతటి సహకారభావంవున్న జన్మభూమి పత్రికాధిపతులు మా ప్రత్యేక ప్రశంసకు పాత్రులు. (సం.)

దీనితో తేలిపోయింది "జన్మభూమి" పత్రిక ఆత్మశుద్ధి; తనకు లేకుండా కాజేసింది కదా అన్న కసితో, 'పాకిస్తాన్' పత్రిక తన బండారమూ 'జన్మభూమి' బండారమూ బయట పెట్టింది.

ఇదే సంచికలో, నైజాంలో ప్రజలనుభవిస్తున్న నరకబాధలను వివరించిన వ్యాసాలు కూడా వున్నాయి. సూరవరపు ప్రతాపరెడ్డి, అశోక మెహతా, అరుణ ఆసఫాలీ, మొదలైనవారు నైజాం సంస్కరణలలోని బూటకాన్ని, ప్రజలనుభవిస్తున్న నరక యాతనలనూ వివరించారు. 'జన్మభూమి' యింతకు పూర్వం కూడా, యీ సత్యాన్ని దాచే అనేక వ్యాసాలు ప్రకటించింది. ఈ సంచిక సంపాదకీయంలో కూడా:

"జనాభా మొత్తం కోటి అరవై మూడు లక్షలపైచిలుకుంటే రెండులక్షల పాతికవేల మందికి మాత్రమే వోటింగ్ హక్కు కల్పించబడినది. వారిలోనూ నూటికి నలుగురికంటె హెచ్చుగా వోటు చేయలేదు." అనీ "మొన్న ప్రవేశపెట్టిన సంస్కరణలలో ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యములే మృగ్యమైనప్పుడు వాటి వ్యాప్తి నిరూపణకు తావెక్కడ?" అనీ యీ సంస్కరణల ఫార్సును ఖండించింది.

అయితే యిప్పుడు ఎందుకీ పొగడ్తలు? దీనికి కారణం లేకపోలేదు. నైజాం ప్రభుత్వం తన నిరంకుశపరిపాలనను కప్పిపుచ్చుకోవడానికీ, ధర్మరాజ్యంగా చలామణీ కావడానికీ, లంచాలిచ్చి, పత్రికలనోళ్ళు ప్రచారక సంస్థలనోళ్ళు కట్టివేస్తోంది. (దీన్నే వెండిచెప్పుతో కొట్టడం అంటారు, వెండికొంచెం మోటుగా) ఏ. పి. ఐ. కి యేడాదికి 20 వేలు యిస్తున్నదట; "రహబర్" "పయామ్" వగైరా పత్రికలను కూడా యిలాగే మేపుతున్నదట.

అదే ప్రకారంగా మహాఘనత వహించిన ఆదర్శ ప్రభువు నైజాం పాదుషా వారి కృపారసం, "జన్మభూమి"పై కూడ కనకవర్షంగా కురిసింది.

తొంభై లక్షలమంది ఆంధ్రులను దుర్భర దాస్యానికీ, ఘోరహింసలకూ గురిచేస్తున్న యీ రాక్షస పరిపాలనను పొగడుతూ డబ్బు కక్కుర్తికి గడ్డికరచిన పత్రిక యెటువంటిదో మీరే నిర్ణయించుకోండి!

రెండు పేజీల పొగడ్తలకూ, ఒకపేజీ యెడ్వర్టయిజ్‌మెంట్లకు, నైజాం ప్రభుత్వ ప్రచారకోద్యోగినుండి యెంత సొమ్ము ముట్టిందో "జన్మభూమి" పత్రిక నడగండి.

డబ్బుకక్కుర్తికి 1 కోటి 60 లక్షలమంది తెలంగాణా ఆంధ్రులకూ, తదితర ప్రజలకూ ద్రోహంచెయ్యవద్దని బుద్ధిచెప్పండి.

అఖిలభారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షులైవుంటూకూడా, తనపత్రిక యీ విధంగా నైజాం నాజీప్రభుత్వానికి అమ్ముడుపోవడం, సంస్థాన ప్రజలకు ద్రోహం చెయ్యడమేనని పట్టాభిగారికి చెప్పండి.

రాజకీయ ఖైదీలపట్ల పోలీసుల దుష్ప్రవర్తన

బెజవాడ, ఫిబ్రవరి, 28

23వతేదీన బెజవాడలోపుస్తకాలు అమ్మిన సందర్భంలో అరస్టు చేయబడ్డ శ్రీ దాసరి రామారావు, (ప్రెస్‌వర్కర్) అమంచి లక్ష్మణరావు, వి. నారాయణరావు గార్లను సబ్ జైల్‌లోపెట్టి దాని అపాత్రర్యాలను కలుగ జేయడమే కాకుండా పోలీసు అధికారులు నీచంగా దుర్భాషలాడారు. ఎప్పుడో ఊడ్చిన గదినికొంచెం బాగుచేసుకున్నా లేదు. రాత్రంతా దుర్వాసనతో బాధపడ్డారు. రాత్రిపూటచలిలో ముగ్గురికి కప్పుకొనుటకు దుప్పట్లు యివ్వలేదు సరికదా, యింటి దగ్గర నుండి తెప్పించుకోనీయలేదు. ఉదయం మ్నాకు దొడ్డికి వెళ్ళాలని తలుపు తీయమంటే ఉదయం 9-30 గంటల వరకు పోలీసులంతా ప్రయివింగుకు వెళ్ళారనే సాకుతో తీయనిరాకరించి చాలఇబ్బందికి లోనుచేశారు. ఈ విషయాలన్నీ సబ్‌ఇనెస్పెక్టరుకు చెబితే "నో దుముయ్, వెధవలు, రాస్కెల్సు" అని ఆతగాడు తిట్టాడు.

శాసనసభలో రాజకీయ ఖైదీలకు మర్యాదగా అన్ని సౌకర్యాలు కలుగ జేస్తామని చెప్పడం, సబ్‌జైళ్ళలో పోలీసు అధికార్లు యింత నీచంగా ప్రవర్తించడం గర్హనీయం. ప్రభుత్వం పోలీసుఅధికార్లమీద తగినచర్య తీసుకొనేటట్లు ప్రజలుచూడాలి.

జమీందారీల రద్దుకు [రె]ండు మూడేళ్లు పడుతుందట!

లింగరాజుగారి ఉపన్యాసం

విజయనగరం, ఫిబ్రవరి 22

విజయనగరంలో రివిన్యూమంత్రి కరంతు గారి రాక సందర్భంలో 21-2-47 తేదీన బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. సభకు సుమారు వెయ్యిమంది జనం వచ్చారు. 'వందేమాతరం' సంపాదకులు శ్రీ కిళాంబి రంగాచారి యం. ఎ. బి. ఎల్. గారు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు ఉపన్యసించిన పిమ్మట అవిసవరపు రాజగోపాలరావుగారు మాట్లాడారు.

తరువాత పార్లమెంటరీ సెక్రటరీ శ్రీ శ్రీ వ్వి. డి. లింగరాజుగారు వచ్చారు. [శ్రీ] మంత్రిగారు అస్వస్థతచే సభకు హాజరు కాలేక పోయారని వారితరఫున మాట్లాడమని తనను పంపారని చెప్పారు. ఇంతలో ప్రేక్షకుల మంది, ఎనిమిదొమ్మల బియ్యం! గోచీ గుడ్డ లేదు! అర్ధినెప్ప మాటేమిటి? అంటూ కేకలు వినవచ్చాయి. వాటికి సమాధానంగా లింగరాజుగారిలా అన్నారు "యావద్భారతదేశం చాల పేదరికంలో వుంది. అందులో మన ఆంధ్రలో మరీ పేదగావుంది. ప్రతివాడి నెత్తురూ పొంగుతోంది. ఇప్పుడు అడిగిన ప్రశ్నలకి సమాధానం ఈసారి వచ్చినప్పుడు తెల్పలో ఆలోచిద్దాం. ...ం మళ్ళీ తెల్పకోవడం తప్పకుండా అవకాశం కలగబోవచ్చును." అన్నారు.

ఖాదీ స్కీము గురించి మాట్లాడుతూ ...వారు కొన్ని మిల్లులు పెట్టబోతున్నారు. ...చేత తన మతాతో ఖాదీస్కీమును వ్యతిరేకించారు. బట్టల షాపుల దగ్గర క్యూలో నిలబడి పోలీసులచే దెబ్బలు తినడంకంటే ఇంట్లోరాట్నం మొదుక్కోడం చాల మంచిది. రాష్ట్రమంతటా మద్యనిషేధం అమలుపరచాలంటే ఇప్పటికే చాలా ఆదాయం తక్కువైంది. దీనిని భర్తీచెయ్యడానికి ...వేలపైన వ్యవసాయాదాయం కలవారికి సుంకం విధిస్తామన్నారు కరంతుగారు. కాని ఎసెంబ్లీలో వున్న చాలమంది సభ్యులకు తమకు సుంకాలు పడతాయని దానిని అంగీకరించలేదు.

"జమీందారీ విధానంగురించి అందరం ఏకాభిప్రాయంతోనే వున్నాం. కాని కమ్యూనిస్టువర్గాలకిమల్లే మేము ఆభూముల్ని ఆక్రమించుకోకుండా ఏదో చల్లగా శాస్త్ర వద్ధతి ...రమిచ్చి తీసుకుంటాం. అలా చేయడానికి రెండుమూడు సంవత్సరాలౌతుంది. అప్పటయినా ఇంకా పై ప్రావిన్సు, ఇండియా కార్యదర్శి అందుకు అంగీకరించాలి. వాళ్లేంచేస్తారో మనమేమీ చెప్పలేము" అన్నారు.

తరువాత విశ్వపరాహిత్యం గురించి మాట్లాడుతూ, కాంగ్రెసులో ముఠాలు, అధికారవాంఛలు లావై పోయాయి. ప్రతివాడూ నాముఠాలో ముప్పైమందున్నారు, నాకు నాలుగు మంత్రిపదవులివ్వండి అంటాడు. ఎందరికని పదవులు యివ్వగలుగుతాం?" అన్నారు.

గత కౌన్సిల్ సమావేశంలో జమీందారీల రద్దుతీర్మానంపై మాట్లాడుతూ మూడునెలల్లో బిల్లుకూడ తెస్తామని కరంతుగారు చెప్పారు. తిరిగి ఈనెల 18వ తేదీన రివిన్యూ మంత్రి అనకాపల్లి సభలో మాట్లాడుతూ "8 నెలలలో జమీందారీ విధానం రద్దును గురించి శాసనం చేసి అమలుపరుస్తాం" (ఆంధ్రప్రభ ఫిబ్రవరి 20) అన్నారు.

కాని రివిన్యూ మంత్రిగారికి పార్లమెంటరీ కార్యదర్శియైన లింగరాజుగారి ఉపన్యాసంతో ఇదిగో బిల్లు, అదిగో బిల్లు, అని చేసే ప్రచారమంతా ఉత్తబూకరింపులు మాత్రమేనని తేలిపోయింది. ఎన్నికల వాగ్దానాలపట్ల కాంగ్రెసు మంత్రివర్గం అలక్ష్యం ప్రదర్శిస్తున్నదని స్పష్టమవుతున్నది.

చీకటి ఎస్టేటునౌకర్ల అక్రమ వసూళ్లు

[illegible], ఫిబ్రవరి 21

ఈ ప్రాంతంలో రైతులపై జమీందారీ నౌకర్ల దౌర్జన్యాలు, అక్రమ వసూళ్లు సాగుతున్నవి. కాలింగు పుట్టుగల్లో బెందాళం వెంకట్రామయ్య అనేరైతు ప్రమాదకరమైన జబ్బులో లేవలేని స్థితిలో మంచంమీద

ల్యాండ్ రివిన్యూబిల్లు సవరించాలి

గన్నవరం తాలూకా రైతుసంఘ తీర్మానాలు

గన్నవరం, ఫిబ్రవరి 20

గన్నవరం తాలూకా రైతుసంఘ కార్యవర్గ సమావేశం 16-2-47న కపిలేశ్వరపురంలో జాలాది రామకోటయ్యగారి అధ్యక్షతను జరిగినది.

సభలో మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన శాంతిరక్షణ ఆర్డినెన్సును తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకు విరుద్ధంగా కార్మిక, కర్షక వర్గానికి వ్యతిరేకంగా అమలు జరపబడుతున్న ఆర్డినెన్సును వెంటనే ఉపసంహరించుకుని అరెస్టు చేసిన ఆంధ్ర రైతు నాయకుడు ప్రసాదరావుగారిని, ఇతర ప్రజానాయకులను ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతూ తీర్మానించారు.

మన రాష్ట్రంలో వ్యవసాయ[పు] దుస్థితికి, కరువు కాటకాలకు కారణమైన జమీందారీ విధానాన్ని ఎట్టి నష్టపరిహారం లేకుండా రద్దు చేయాలని, ప్రస్తుతం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్టేటులాండు రివిన్యూబిల్లులోకూడా జమీందార్లకు బంజరుభూములు జలాధారాలు ...లపైన పెత్తనం యిచ్చుటచే వ్యవసాయ దుస్థితి యథాప్రకారం సాగుతుంది. కాబట్టి పైవసర్లపై జమీందార్లకు ఎట్టి పెత్తనం లేకుండా ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం సూచించిన సవరణలతో శాసనం తీసుకురావలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

ధాన్యానికి కనీసధర నిర్ణయించాలి

ప్రభుత్వం ప్రకటించిన ధాన్యం ధరలు రైతులకు గిట్టుబాటు కావు కాబట్టి ధాన్యానికి సక్రమమైన కనీస రేట్లు ప్రకటిస్తూ, ప్రజలకు కావలసిన జీవితావసర వస్తువులు సక్రమ పద్ధతులలో ప్రజలకు అందునట్లు చేయాలని కోరారు.

ఉయ్యూరు షుగరు ఫ్యాక్టరీ యజమాన్లు ప్రభుత్వం ప్రకటించిన చెరుకు రేటు రైతులకు అందకుండా చేయుటకు యీ సంవత్సరం రైతులు తెచ్చిన ప్రతి టన్ను చెరుకుకు ఏదో వంకతో 20 పౌన్లనుండి 40 పౌన్ల వరకు తూకంలో కోతకోస్తున్నారు. ప్రభుత్వం యీ చర్యను వెంటనే అరికట్టాలని తీర్మానించారు.

పశు, వ్యవసాయ పారిశ్రామిక, యస్. పి. సి. ఏ. ప్రదర్శనములు

బెజవాడలో మార్చి 7, 8, 9

గవర్నమెంటు పశువైద్యశాల కెదురుగా మధ్య తోటలో జరుపబడునని, కార్యదర్శి క్రొత్తగడ్డ భవానీశంకరరంగారావు వ్రాస్తున్నారు:

రొంపేరు బంజరు సమస్యలు

పరిష్కారానికై మార్చిలో మహాసభ

బాపట్ల, ఫిబ్రవరి 23

బాపట్ల తాలూకా రైతుసంఘ సహాయ కార్యదర్శి చల్లా కోటేశ్వరరావు, వ్యవసాయ కూలీసంఘ సహాయ కార్యదర్శి డి. మోషే గార్లు క్రింది ప్రకటన చేస్తున్నారు:

బాపట్ల తాలూకాలో 10000 యెకరాల రొంపేరు బంజరున్నది. ఈ భూమి వరదల వల్ల సాగుకు వీలులేకుండా పడియున్నది. వరదలు పోయే ఏర్పాట్లుచేస్తే బంజరు 10000 ఎకరాలే గాక రైతుల భూములు మరియొక 10000 ఎకరాలు సంపూర్ణమైన పంటలు పండుతాయి.

తాలూకా రైతుసంఘం, తదితర ప్రజాసంస్థల ఆందోళన ఫలితంగా ప్రభుత్వం 98 లక్షల రూపాయలు మంజూరుచేసి రొంపేరు స్కీము పని ప్రారంభించింది. కాని కంట్రాక్టరు ద్వారా పని చేయించడంవల్ల కూలీలకు కూలి గిట్టక పనిమంది తగ్గిపోవడం జరుగుతుంది. అందువల్ల పని త్వరలో పూర్తి అయ్యే సూచనలు లేవు. కనుక పని కంట్రాక్టు కూలీలకే యిచ్చినయెడల గడువులో పని పూర్తి అవుతుంది.

అధిక ఆహారోత్పత్తి క్రింద బంజరు భూములు సాగుచేసుకోవచ్చునన్న మద్రాసు గవర్నమెంటువారి ప్రకటన ప్రకారం కొందరు పేదరైతులు, వ్యవసాయ కూలీలు గత నాలుగైదు సంవత్సరములనుండి బంజరు ఆక్రమించి బాగుచేసి సాగుచేసి కష్టనష్టములకోర్చి పండించినారు. ఆభూమినే లంచగొండి కరణాలు, రివెన్యూ ఉద్యోగులు మిలటరీవారివద్ద తదితరులవద్ద లంచాలు పుచ్చుకొని వారికిస్తున్నారు. బాపట్ల దగ్గ మాలపల్లి పేదలు సాగుచేయుచున్న సుమారు వందయకరముల భూమి యితరులకు యిచ్చి సాగుచేయుచున్న పేదలను ఆ భూమినుండి వెళ్ళగొట్టారు.

ఇదేవిధంగా వ్యవసాయకూలీ కాంగ్రెస్ అను పేరుతో కొంతమందిపెద్దలు కూలీలలో చీలికలుపెట్టి తగాయిదాలు తెస్తున్నారు. కంకటపాలెం గ్రామఖండంలోని బంజరు భూమిని ఆ గ్రామపేదలు సమిష్టిగా 800 యకరములు ఆక్రమించారు. గుర్తులు పెట్టుకొన్నారు. ఆ భూమినే యీతేరు, చేబ్రోలు నుండి వచ్చిన కొందరు అదివరకువున్న గుర్తులుతీసివేసి కొత్తగా వీసు గుర్తులు పెట్టుకొన్నారు. ఇదేమిటని ఆ కంకటపాలెం పేదలు అడిగితే మేము వ్యవసాయకూలీ కాంగ్రెస్‌లో చేరినాము. మాకు యీ భూమి కాంగ్రెసు ప్రభుత్వం యిచ్చింది అని సమాధానం యిచ్చారు. ఇలాగే పుప్పరపాలెం పేదలు గట్లుపెట్టుకొన్న భూమిని అప్పికట్ల మాలపల్లివారు గట్లుపెట్టుకొన్నారు. చిన గంజాము శివారు బంగారురెడ్డిపాలెం రైతుల వద్ద బంజరు యిస్తామంటూ డబ్బు వసూలు చేసినారు. ఈ రకంగా వ్యవసాయకూలీ కాంగ్రెసు పేరుతో కూలీలలో చీలికలు కలిగించుచున్నారు.

మూలపాలెం ఖండంలో మిలిటరీవారు గత మూడు సంవత్సరములనుండి సాగు చేయుచున్న భూమిని శారదా నికేతనమునకు, కాంగ్రెసు బాధితులకు ఇస్తామంటున్నారు. ఇది చాల అన్యాయం.

పై పరిస్థితులను చర్చించుకొని రొంపేరు బంజరు సాగుచేసే పేదలలో తగవులు రాకుండా చూడాలి. స్కీము తొందరగా పూర్తిచేయించాలని తీవ్రమైన ఆందోళన చేయాలి. ఇందువిషయమై మార్చి మొదటి వారంలో బాపట్లలోజరుగు రొంపేరు బంజరు రైతుల మహాసభకు వేలాదిగా ప్రజలువచ్చి సభను జయప్రదం చేయండి. ఈలోగా గ్రామగ్రామాన సభలుపెట్టి, తీర్మానాలుచేసి ప్రభుత్వానికి, పత్రికలకు పంపాలి.

కృష్ణాజిల్లా యువజన మహాసభ

చినవోగిరాలలో మార్చి 17, 18, 19

బెజవాడ, ఫిబ్రవరి 22

కృష్ణాజిల్లా యువజనసంఘ వర్కింగు కమిటీ సమావేశంలో జిల్లా వైజ్ఞానిక ఆటల పోటీలు మార్చి 17, 18, 19 తేదీలలో చినవోగిరాలలో జరుపుటకు నిశ్చయించిరి

బస్సు యజమానులు లంచగొండి ఉద్యోగులూ కలసి, కార్మికులకు ప్రజలకు చేసేద్రోహం

బెజవాడ, ఫిబ్రవరి 24

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ఆర్గనైజర్, బోస్యభట్ల సత్యనారాయణగారిలా ప్రకటిస్తున్నారు.

బస్ యొక్క జీవితం 5 సంవత్సరాలు మాత్రమే. ఈ 5 సంవత్సరాల అనంతరం బస్‌ను నడిపేవారు శిక్షార్హులు. కాని యుద్ధకాలంలో కొత్తబస్‌లు సప్లయి చెయ్యలేక ఈ నిబంధన సడలించబడింది. అందువల్ల యీ అవకాశం వినియోగించుకొని బస్ యజమానులు 10, 11 సంవత్సరాలైనా పనికిమాలిన బస్‌లను ఉపయోగిస్తూ ధనము విశేషంగా ఆర్జిస్తున్నారు. ఇట్టి పనికిమాలిన బస్‌లవలన ప్రజలయొక్క, వర్కర్లయొక్క ప్రాణాలు ప్రమాదాలకు గురికావడం నిత్యం చూస్తూనే ఉన్నాం.

ఆంధ్రరాష్ట్రం మొత్తంమీద ఉన్న బస్‌లను పరీక్షిస్తే యీ రకంగా పనికిమాలిన బస్‌లు సగానికిపైన తేలుతాయి. ఆశ్చర్యకరమైన విషయమేమంటే యుద్ధం ముగిసి రెండు సంవత్సరాలు కావచ్చినా, నేటికి ఇదే పరిస్థితి. దీనిని గురించి విచారణ జరిపి, పాతబస్‌లు స్థానే కొత్తబస్‌లు వేయించే నాధుడు లేడు.

ఇంతతో కాలేదు. బస్‌లు రిపేర్లలో ఉన్నాయనే నెపంతో కొన్ని బస్‌లను త్రిప్పకుండా నెలలకొలది షెడ్లలోనే ఉంచుతున్నారు. వాటిస్థానే స్పేర్ బస్‌లను నడిపి సర్వీసు కుంటుపడకుండా చెయ్యరు. రిపేర్లలో ఉన్నవాటిని ప్రతి కంపెనీకి వర్కుషాపులు, మెకానిక్‌లుఉన్నా వెంటనే రిపేరు చేయించి లైనుమీదకు పంపరు. దీనివలన ప్రయాణీకులు టిక్కెట్లుదొరకక ఎగబడడం, టిక్కెట్లకు అదనంగా డబ్బుయిచ్చి కొనుక్కోవడం, అసలు దొరకనివారు ఎండలో మాడుతూ స్టాండులోనే సాయంకాలం వరకూ పడిఉండి పనులు చెడగొట్టుకుని యింటికి చేరడం జరుగుతోంది.

ప్రయాణీకులు ఓవర్‌లోడ్‌వల్ల నానా బాధలు పడుతున్నారేగాని, యజమానుల ఆదాయంమాత్రం, ఓవర్‌లోడ్‌వల్ల టిక్కెట్లు బ్లాక్‌మార్కెట్‌రేట్ల కమ్మడంవల్ల తగ్గడం లేదు. పైగా నిలిచివున్న బస్‌లకయే ఖర్చులు తగ్గుతున్నాయి. తాత్కాలికంగా నిలిచివున్నా రిపేర్లలోని బస్‌లపై వర్కర్లకు జీతాలు యివ్వరు. అయిల్సు, బొగ్గు వగైరా ఖర్చులు వుండవు. పన్నులుతగ్గుతాయి. ఈరకంగాతమ కియేఖర్చులు తగ్గించుకుంటూ యజమానులు లాభాలు పెంచుకొని, ప్రజలను వర్కర్లను నానాహింసలకుగురిచేస్తున్నారు. లంచగొండి ఉద్యోగులు యీ విషయాలను బయటికి రాకుండా కప్పిపుచ్చి యజమానులపై చర్య తీసుకోకుండా వారిని కాపాడుతున్నారు.

పై విధంగా రిపేర్ల పేరుతో నెలలతరబడి నిలుపుచేసిన బస్‌లకు ఉదాహరణలు కొన్ని యిస్తున్నాను.

కృష్ణాజిల్లాలో నేషనల్ కంపెనీ నెం. 28 బస్, ఆంధ్ర కంపెనీ నెం. 27 బస్, గోపాలకృష్ణా కంపెనీ నెం. 158, 140 బస్‌లు సుమారు 4 మాసాలనుండి ఆగిపోయి నేటికి తిరగడంలేదు. వాటిస్థానే బస్‌లు లేవు. లోగడ ఈ విధంగానే ఆగి ఈమధ్యనే నెం. 5-4 మాసాలు లైన్‌మీదకు వెళ్ళనవి.

నేషనల్ నెం. 189 — 6 మాసాలు, నెం. 32 — 2 మాసాలు;

గోపాలకృష్ణా నెం. 198 — 6 మాసాలు, నెం. 86 — 5 మాసాలు, నెం. 628 — 4 మాసాలు, నెం. 279 — 2 మాసాలు. నెం. 302 — 1 మాసం.

ఆంధ్ర — నెం. 82 — 4 మా, నెం. 313 — 1 మా,

ఆగిపోయాయి. వీటికి బదులీబస్‌లులేవు. ఇలాగే రాష్ట్రంలోగల అన్నికంపెనీలలోను ఈపరిస్థితులున్నాయి.

ఈ విధంగా యజమానులు లంచగొండి ఉద్యోగులు ఏకమై చేస్తున్న యీ అన్యాయాన్ని అరికట్టడానికి ప్రజలు కార్మికులు అంతా పూనుకోవాలి.

(1) 5 సం॥లు దాటి సర్వీసులోవున్న బస్‌ల స్థానే కొత్తబస్‌లు వెయ్యాలని,

(2) రిపేర్ల పేరుతో నిలుపుదల చెయ్యబడిన బస్‌లస్థానే స్పేర్‌బస్‌లు నడిపించని యజమానులను, వారికి మద్దత్తునిస్తున్న ఉద్యోగులను శిక్షించాలని,

(3) ఇప్పుడు నిలిచి ఉన్న వాటిస్థానే స్పేర్ బస్‌లు వెంటనే నడపాలని,

(4) ఓవర్‌లోడ్ చేసేటటువంటి, బ్లాక్ మార్కెట్టురేట్లకు టిక్కెట్లు అమ్మేటటువంటి బస్‌ల యజమానులను శిక్షించాలని తీవ్ర ఆందోళన సాగించాలి.

మోటారు కార్మికులకు బర్తరఫులు, సస్పెన్షన్లు

ఆంధ్ర మోటారుకంపెనీ జులుం

బందరు, ఫిబ్రవరి 19

బందరు పట్టణ ట్రేడ్‌యూనియన్ ఆర్గనైజరు బి. రామచంద్రరావుగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

ఈ నెల 2వ తేదీని పామర్రు, గుడివాడ మాతీపీడు డివిజన్ బస్సుకార్మికులు తమ కనీస కోర్కెలకొరకై సమ్మెచేశారు. కృష్ణాజిల్లా కలెక్టరుగారి ఎదుట బస్సు యజమానులకు, కార్మికులకు రాజీ కుదిరింది. దాని ప్రకారం సమ్మెలో పాల్గొన్నారనే కారణంతో కార్మికులను ఎవరినీ పనులనుండి తీసివేయకూడదు. కాని బందరులో వున్న ఆంధ్రా మోటారు ట్రాన్సుపోర్టు కంపెనీ యజమానులు సమ్మెలో పాల్గొన్నారనే కారణంతో సమ్మెకు ఇతర లైన్లలోని కార్మికులు సహాయం చేశారనే కారణంతో ఈ క్రిందివారిని పనులనుండి తీసివేశారు.

మహమ్మద్ ముస్తఫా అనే డ్రైవరును, వీరాస్వామి అనే కండక్టరును పనిలోనికి రానివ్వలేదు. గూడూరు దాంకోటయ్య, జంపన బ్రహ్మలింగం, అకుల రామనయ్య, కొంగితల నరసింహారావు, అంబటి వైకుంఠ నారాయణమూర్తి, ఎం.డి. జావర్, డి. రాఘవయ్య అనే కార్మికులను డిస్‌మిస్ చేశారు. కిలారు రామకోటయ్య, యలమంచిలి వెంకటేశ్వర్లు అనే కార్మికులను ఒకనెల సస్పెండు చేశారు.

తమ్మిన సత్యనారాయణను 6 రోజులు సస్పెండుచేశారు. సుంకర సుబ్బారావును, సుంకర బాపనయ్యను పిలిచేవరకూ (టిల్‌వర్దర్‌ఆర్డర్సు) పనిలోనికిరావద్దన్నారు.

కుటుంబాలకు కుటుంబాలు కొంపాగోడు వదలిపెడుతున్నారు

హుజూర్‌నగర్ తాలూకాలో పోలీసు పటేల్ రౌడీల దురాగతాలు

(మా విలేఖరి)

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 20

స్త్రీలను అవమానపరచడం, ఇండ్లను దోచుకోడం, పంటపొలాలను నాశనం చేయడం—ఇవి చౌటపల్లి పోలీసుపటేల్ (ముల్కి) చేస్తున్న రాక్షసకృత్యాలు. చౌటపల్లి, ఐక్కమంతులగూడెం గ్రామాలు కృష్ణా జిల్లా లింగగిరి పరగణా పొలిమేరలో ఉన్నాయి. నల్లగొండజిల్లా హుజూర్‌నగర్ తాలూకాకు చెందిన గ్రామాలు. చౌటపల్లి నివాసియైన ఐక్కమంతులగూడెంలో పోలీసు పటేల్ భోగాల వీరారెడ్డి నివాసం. ప్రజల ఆస్తిని దోచుకొని ఇతడు పెద్ద భూస్వామి అయాడు. ఇతడూ, ఇతని తమ్ముడు పిచ్చిరెడ్డి, తమ్మునికొడుకు కోటిరెడ్డి మరికొందరు రౌడీలతో సాగించు తున్న అమానుష్యాలు చెప్పనలవికాదు. హిట్లర్—ముస్సోలినీలాంటి ఈ అన్నదమ్ముల దురంతాలకు భయపడి కొంపాగోడు వదిలి కుటుంబాలకు కుటుంబాలు పారిపోవలసి వస్తోంది.

ఇదివరకు పైరెండు గ్రామాలలోను శ్రమజీవుల సంఘాలుపెట్టుకొని ప్రజలు రెడ్డి దోపిడిని ఎదిరించి అరికట్టారు. చిన అపూళ్లల్లో వృద్ధిగతులులేక వీరారెడ్డి పారిపోయాడు. నెల రోజులు హుజూర్‌నగర్‌లో తలదాచుకొన్నాడు. తర్వాత మిలిటరీని తీసుకువచ్చి పై గ్రామాలపై దాడులు చేయించాడు. దాడులు జరిగిన తర్వాత ఉన్న అరాజక పరిస్థితులలో అతడు తిరిగి మాతుక కృత్యాలకు పూనుకున్నాడు.

శీలము చెరిచే ప్రయత్నం ప్రతిఘటించితే పలాయనం

వీరారెడ్డి, అతని తమ్ముడూ, తమ్ముని కొడుకూ, సత్యనారాయణ, సుబ్బయ్య అనే రౌడీలు, మరికొందరు రౌడీలు నానా అత్యాచారాలు చేస్తున్నారు. వీళ్ళ చేతిలో అంగుళాల కత్తి ఒకటి ఉంటుంది. ఒక తుపాకీ ఉంటుంది. ఇంకా గొడ్డళ్ళు బరిసెలతో ఊరేగుతారు. తప్పతాగి స్త్రీలను అవమానపరుస్తున్నారు. 18-1-47న మడియాల సీతమ్మగారిని ఇంట్లో నిర్బంధించి చెరచబోయారు. 28-1-47న పోలీసు పటేల్ వీరారెడ్డి తమ్ముడు పిచ్చిరెడ్డి రాత్రివేళ బాగా తప్పతాగి వచ్చాడు. మడియాల సీతమ్మ, శ్రీపతి కోటమ్మగార్లను బలవంతంగా చెరచడానికి ప్రయత్నించారు. వారెదుర్కొని ప్రతిఘటించగా భయపడి పలాయనం చిత్తగించారు.

ఇండ్లు—పొలాల దోపిడి

మామిడి రాములు (వడ్లకారి) గారి దొడ్లో మూడుపుట్ల జొన్నపైరు కోయించి తన ఇంటిలో రోసుకొన్నారు. అయన కలాదుకాణం దోయించి 200 రూపాయల పనులు కాజేశారు. గుండా గోవయ్యగారి ఇల్లుతాళంపగులగొట్టి పుట్లకొలది వేరుశనగ, ఇత్తరిసామగ్రి, బట్టలు దోచారు. ఇంట్లో తప్పు పాతిపెట్టారేమోనని ఇల్లంతా త్రవ్వించి పాడుచేశారు. జొన్నచేను పశువులకు మేపించారు. దాదాపు గోవయ్యగారికి నాలుగువేల రూపాయలదాకా నష్టం ఉంటుంది.

గుండా గోవయ్యగారు సంఘ నాయకులలో ఒకరు. వీరి బాధలు పడలేక ఆయన నాల్గెకరాల వ్యవసాయం, ఇల్లు, పశువులను వదిలి భార్య, పిల్లలతో గ్రామం విడిచి పోయారు.

ఇంకా ఇలాగే అనేకమంది రైతుల పొలాలను పశువులచే మేపించుట, కాలుపీకించుట, పొలాలని సామగ్రిని పాడుచేయుట, పరాయివారి గ్రామస్థుల ఇండ్లలో స్త్రీలను "మీ వాళ్ళను పట్టుకరండి. లేకపోతే మీరుకూడా రండి" అని బెదరించి హింసించి కరుమట చేస్తున్నారు. కొండగిసర్ల అంటారు తీసుకొని పడతీస్తున్నారు. ఈ బాధకులు బాధ పడలేక దాదాపు 15 కుటుంబాలు గ్రామాలను విడిచి వెళ్ళిపోయారు. వీరు గుంటూరు ప్రాంత

అలో దిక్కులేక వీధులలో అల్లాడుతున్నారని తెలియవస్తోంది.

ఈ దురంతాలన్నిటినీ పోలీసుపటేల్ భోగాల వీరారెడ్డి పోలీసు అధికారుల సహాయంతో చేస్తున్నాడు. ఈ గ్రామాలకు సమీపంగానున్న యాతవాకిళ్ళలో రిజర్వుపోలీసు మకాంవేసిఉంది.

నైజాం పోలీసుల, రౌడీల ఈ స్వైర విహారాన్ని ప్రజాసంస్థలన్నీ ఐక్యమై ప్రతిఘటించాలి. లేకపోతే మానవత్వమే నశించిపోతుంది. ఈ నరరూపరాక్షసుల దుండగాలకు హద్దు పద్దూఉండదు.

పరగణా కాంగ్రెసు నాయకుని ఖండన

శ్రీనివాసపురం, ఫిబ్రవరి 20

లింగగిరి పరగణా కాంగ్రెసువాదులును, ఆహారకమిటీ సభ్యులును అయిన కట్టా వుల్లయ్యగారిలా వ్రాస్తున్నారు:

"మా పరగణా పొలిమేరలలో వున్న ఐక్కమంతులగూడెం, చౌటుపల్లి గ్రామాలలో జరుగుతున్న ఘోరాలనివిని, నిజ పరిస్థితులను విచారించడా:కి సోదర దేశభక్తులతో వెళ్లాం. షేక్ ఖాజాసాహెబ్, నింగరించిన కందురెడ్డి, కాయన రఘురాములు, బచ్చు లకూర సోమయ్య (హరిజన్) గార్లతో కలిసివెళ్లాం. పైన వివరించిన ఘోరాలను విన్నాము. పాడయిపోయినపంటచేలు స్వయంగాచూచాం.

"పోలీసు పటేలు వీరారెడ్డితో స్వయంగా మాట్లాడి ఈ ఘోరకృత్యాలను మాన్పించ ప్రయత్నించుదామని అయనవద్దకు వెళ్లాం. కాని ఆయన మామాటలు వినిపించుకోలేదు. వారి రౌడీలలో ముఖ్యుడైన సత్యనారాయణను చేతులుపట్టుకొని "స్త్రీలను అవమానించుట పనికిరాదని" ఎంతో బ్రతిమాలినాము. కాని ఈ దుర్మార్గుల హృదయం కరుగలేదు.

ప్రభుత్వానికి హెచ్చరిక

"ఈవిధమైన రాక్షసచర్యలు రోజుకు రోజు ఎక్కువై కుటుంబాలు లేచిపోవుచున్నవి — గ్రామం స్మశానంగా తయారవుచున్నది. కావున ప్రభుత్వం వెంటనే యీ దుర్మార్గులపైన, తగిన కఠిన చర్య తీసుకొని యీ దురంతాలను అపుజేయాలి.

ఈ దుండగాలను సమర్థించి ఏ ప్రభుత్వం కూడా శాంతి నిలపజాలదనేది గుర్తించి వెంటనే ప్రజల ధన, మాన, ప్రాణాలకు సంపూర్ణ రక్షణ యివ్వాలి.

దేశభక్తులకు మనవి

"ఈ ఘోర నిర్బంధాలను అనుభవించుచున్న సోదర అమాయక ప్రజల కష్టాలు తొలగించుటకు పార్టీభేదాలు పాటించక అన్ని పార్టీల దేశభక్తులు కదిలి సంపూర్ణ త్యాగం చేసి ప్రజలకు తోడ్పడి రక్షించాలి.

"ఈ స్థితిలో సోదర ప్రజానీకానికి ఒక మనవిచేయుచున్నాను. అక్కడ మన సోదర రైతు కూలీలు ఇలాంటి బాధలకు లోనవుతూంటే మనంచూస్తూకూర్చోడం మనందరికి సిగ్గుచేటు. వారిని రక్షించుటకు మనమంతా అన్నివిధాల సహాయపడాలి. రైతు కూలీల గౌరవాన్ని కాపాడి, ప్రజాబలాన్ని రుజువు చేయండి. ఇక సహించుటయన్న, రైతు కూలీ బలంలో నిరికియున్నదని రుజువు చేయుటే అవుతుంది. కావున ఒక్కుమ్మడిగా కదిలిమానవరూప రాక్షసులకు బుద్ధిచెప్పండని ప్రార్థించుచున్నాను."

కామ్రేడ్ ముత్తయ్యా అరెస్టు

తిరుదునాపల్లి, ఫిబ్రవరి 20

మదరాసు "ప్రజారక్షణచట్టం" క్రింద కామ్రేడ్ ముత్తయ్యను తిరుదునాపల్లిలో పోలీసులు అరెస్టుచేశారు. మద్రాసుజిల్లా కమ్యూనిస్టు కార్యదర్శిగాను, ప్రజాశక్తి మద్రాసు విలేఖరిగాను ముత్తయ్యగారిదివరలో పనిచేశారు.

ప్రజాస్వామ్యం ఏర్పడే వరకు పోరాటం మానం

చైనా కమ్యూనిస్టు సేనాని ప్రకటన

యెనాన్, ఫిబ్రవరి 23

"చైనాలో త్వరలో శాంతి ఏర్పడాలనే కమ్యూనిస్టులు హృదయపూర్తిగా కోరుచున్నారు. కాని, శాంతి స్థాపన అవకాశాలన్నిటినీ కాలదన్ని దీర్ఘకాలం అంతర్యుద్ధం కొనసాగించడమే కొమింటాంగు ప్రభుత్వపు ఉద్దేశమయితే మేము అందుకు సిద్ధంగానే ఉన్నాం. అంతిమ విజయం సాధించగలమని మాకు పూర్తినమ్మకముంది. చైనాలో ప్రజాస్వామ్యం నాలుగుపాదాల నెలకొనేవరకు మేము పోరాడి తీరుతాం" అని చైనా కమ్యూనిస్టు సర్వ సేనాధిపతి జనరల్ చూ టే పత్రికా విలేఖరులతో చెప్పాడు.

"చైనా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఇతరదేశాల సహాయం గాని, సలహాలుగాని అక్కరలేదు. ఛంగ్ కై షేక్‌కు అమెరికా ప్రభుత్వం సహాయంచేసి, ప్రోత్సహించి ఉండకపోతే, అంతర్యుద్ధం ఏనాడో ముగిసిఉండేది. చైనా సమస్య అందరికి శ్రేయస్కరంగా పరిష్కారమయి ఉండేది" అని చూ టే అన్నాడు.

చైనా కమ్యూనిస్టుపార్టీకి, రష్యాకు ఏమైనా సంబంధం ఉందా అన్న ప్రశ్నకు "మూడవ ఇంటర్నేషనల్ రద్దయినతరువాత రష్యాకు మాకూ ప్రత్యేకమైన సంబంధాలేమీ లేవు" అని చూ టే స్పష్టంచేశాడు.

"చైనాలో మధ్యవర్తిత్వాన్ని మానుకున్నామని అమెరికా ప్రభుత్వం ప్రకటన చేసిన తరువాత అంతర్యుద్ధం అన్ని రంగాలకు వ్యాపించింది" అని చూటె వివరించాడు.

కమ్యూనిస్టు విజయం

నాంకింగు, ఫిబ్రవరి 25

మంచూరియాలో చూగ్‌చాన్ రంగంలో ముఖ్య కొమింటాంగు కేంద్రమయిన షెనిపై నగరం కమ్యూనిస్టుల వశమయిందని ప్రభుత్వవర్గాలు ఒప్పుకున్నాయి. మంచూరియాలో కమ్యూనిస్టు విజృంభణ తీవ్రమవుతూందని వీరి ప్రకటన తెలిపింది.

బర్మా ఎన్నికలలో కమ్యూనిస్టుల పోటీ

రంగూన్, ఫిబ్రవరి 25

బర్మాకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి థాకిన్ థాన్ టూన్ ఏప్రియలు నెలలో బర్మాలో జరగబోయే ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ పాల్గొంటుందని ప్రకటిస్తూ ఇల్లాగఅన్నారు.

"ఆంటిఫాసిస్టు లీగ్‌లోని మితవాద శక్తుల పలుకుబడి అంతరింప చేసేటట్లుగా లీగ్‌తో ఎక్కువ సన్నిహిత సంబంధం పెట్టుకొనడానికి కమ్యూనిస్టుపార్టీ ప్రయత్నిస్తుంది".

రష్యా రుమేనియా వర్తక ఒడంబడిక

రుమేనియా పునర్నిర్మాణానికి తోడ్పాటు

బుకారెస్టు, ఫిబ్రవరి 24

రుమేనియా, సోవియటు దేశాలకు ఒక వర్తక ఒడంబడిక కుదిరింది. దీనిప్రకారం ఈ సంవత్సరం ఈ రెండు దేశాలమధ్య 1½ కోట్లడాలర్ల విలువగల సరుకుల వర్తకం జరుగుతుంది. అంతేకాకుండా సోవియటు రుమేనియాలకు ఒక కోటి డాలర్లు అప్పు ఇస్తుంది. దీనిని రుమేనియా వాయిదాలలో తీర్చుకోవచ్చు.

రుమేనియాలో పారిశ్రామిక పునర్నిర్మాణం జయప్రదంగా జరిగి, ఆర్థిక వ్యవస్థ బాగాబలపడడానికి అత్యవసరమైన ఉక్కు, ముడిఇనుము, కోక్, బొగ్గుమా, బట్టలను సోవియటు సప్లయిచేయడానికి అంగీకరించింది.

గొప్ప నాటక ప్రదర్శనం

27-2-47 (రాత్రి గం॥ 10 లకు) గురువారం

గుడ్లవల్లేరు హాలులో

ఆంధ్ర ప్రజా నాట్యమండలి కృష్ణాదళం వారిచే

అపనింద (సాంఘిక నాటకం)

రచన: సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు.

రేట్లు సమ్మతో: రు. 3—12—0; 2—12—0; 1—0—0; 0—10—0.

4-3-47 మంగళవారం కంకిపాడు గాంధిమహల్లో

ఏ. వి. సుబ్బారావు, సెక్రటరి.

లీగు ఉద్యమం విరమణ

పంజాబ్ ప్రభుత్వంతో లీగ్ రాజీ

లాహోరు, ఫిబ్రవరి 26

పంజాబు ప్రభుత్వానికి, ముస్లింలీగుకూ మధ్య రాజీ కుదిరింది. రాష్ట్ర లీగ్ ఉద్యమాన్ని విరమిస్తూ ప్రకటించింది.

సంధిషరతులు ఇవి:

(1) బహిరంగసభలపై నిషేధంఉండదు. ఊరేగింపులపై వుంటుంది.

(2) ప్రజారక్షణ ఆర్డినెన్సును రద్దుచేసి కొని, అవసరమనుకున్న పద్ధతిలో [illegible] చేయాలి.

(3) 325 సెక్షన్ క్రిందగాని, [illegible] అయినహింసానేరాలకుగాని అరెస్టు [illegible] తప్ప ఉద్యమం సందర్భంలో అరెస్టయిన వారిని, శిక్షించినవారిని, విచారణలో వున్న వారిని, డిటైన్ చేయబడినవారిని [illegible] చేస్తారు.

భారత సమస్యపై పార్లమెంటు చర్చ

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత లార్డు మన్సర్ ఇలా అన్నాడు: "లారెన్సు స్పష్టంగా ఏదీ చెప్పలేదు. లేదీని నిర్ణయించడం సరికాదు. అసలు మీరు అధికారాన్ని ఎవరికి అప్పగిస్తారు? కేంద్ర ప్రభుత్వం ఏర్పడుతుందన్న నమ్మకమేమిటి? ప్రభుత్వంవారు స్పష్టంగాఏంచేస్తారో చెప్పలేకపోతున్నారు. దేశరక్షణ ఎవరిచేతవుంటుంది? పార్టీలమధ్య సమాధానం కుదరకుండా బ్రిటిష్ వెడలిపోరాదు" అని ఈయన బ్రిటన్ ఇప్పుడే స్వతంత్రమిచ్చినట్లుగా మాట్లాడాడు.

సాలిస్బరీ, జిన్నా—నెహ్రూలు సమాధానపడరని, మౌంటబాటెన్ సొంత రాజ్యాంగ చట్టం తయారుచేయలేదని దబాయించాడు.

ఇండిపెండెంటు పార్టీకి చెందిన లార్డు డార్విన్ బ్రిటిష్ ప్రకటనను అభినందించాడు.

వ్యర్వేటివ్ పెర్పోర్తున్ కూడ కన్సర్వేటివ్ సభ్యులందరిలాగే భారతదేశంలో అంతర్యుద్ధం, రక్తపాతం కరువుకాటకాలు బ్రిటిష్ వెడుతూనే వస్తాయన్నాడు. అపరిభన్నీ బ్రిటన్‌తోపాటే ఇండియాకు వచ్చాయన్న సత్యం మరుగుపర్చజూచాడు.

ప్రజాతంత్రమే సాధ్యంకాదట

ఈయనింకా ఇలా అన్నాడు. "భారతదేశంలో ఎన్నటికీ ప్రజాతంత్ర పాలన సాధ్యంకాదు. భారతదేశ సమస్యకు కన్సర్వేటివ్‌ల మార్గాంతర మేమంటే నేను చెబుతాను. నైతికంగా భారతదేశాన్ని బ్రిటన్ పరిపాలించే హక్కుంది. అదిలేదనుకుంటే వెళ్ళిపోవలసిందే. కాని వెనక మన తాతముత్తాతలు తీసుకున్న బాధ్యతను మనం వహించాలనుకుంటే భారత పాలనను మనమే సాగించాలి" అని పాతకాలపు సామ్రాజ్యవాదుల పాటాన్నే ఈయన అప్పగించాడు.

లార్డు స్కార్బరో మరీ మోటుగా తమ దుష్టబుద్ధిని వెల్లడించి ఇండియాను వదలివేయడంకన్నా ఇంకా పది ఇరవై ఏళ్లు పాలించడం మంచి మార్గమన్నాడు.

ప్రభుత్వ సమాధానం

ప్రభుత్వ పక్షంగా చర్చకు లార్డు లిస్టోవల్ సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"భారతదేశాన్ని బ్రిటన్ [illegible] చెప్పడంలేదు. అధికారాన్ని బాధ్యతగల భారతీయులకు అప్పగిస్తామని మాత్రమే [illegible] చెప్పాము. ఇది సైనిక కార్యక్రమం కాదు. కేవలం రాజకీయ చర్య మాత్రమే."

బ్రిటిష్ సేన ఉంటుందా పోతుందా చెప్పడానికి వెనుకంజ

కన్సర్వేటివ్ సభ్యుడు: "అంటే బ్రిటిష్ సేన, సివిల్ సర్వీస్ ఉద్యోగులు ఉంటారా?"

లిస్టోవల్: "అన్ని వివరాల్లోకి పోవడం సరికాదు. ఇప్పుడేంచెప్పినా రికార్డులో నిలుస్తుంది" అంటే ఇందులో లిస్టోవల్ స్పష్టంగా బ్రిటిష్ సేన ఉండదని చెప్పలేకపోయాడు. బ్రిటిష్ కుటిల నీతికి ఇది మంచి నిదర్శనం.

లార్డు రాంకెలర్: "బ్రిటిష్ సేన కొత్త ప్రభుత్వం ఆజ్ఞలపై భారతదేశంలో ఉంటుందా?"

ఈ ప్రశ్నకు కూడా లిస్టోవల్ జవాబు చెప్పక తప్పించుకొని ఇలా అన్నాడు: "గూర్ఖా సేనల విషయమై సంప్రదింపులు భారత ప్రభుత్వంతో సాగిస్తాము. అనేకులకు మంచి అవకాశాలు కల్పిస్తాము. లీగు రాజ్యాంగసభలో చేరేవరకు మనం కాచుకోలేము.

"బ్రిటిష్ ప్రకటనను హిందూ - ముస్లిం పత్రికలు పొగిడాయి. మా విధానం ఎలా సవిచేయడానికి అవకాశ ముందో చూచే అవకాశ ఇవ్వాలి. పార్టీలన్నిటికి రాజీ కుదిరేదాక వేచివుండడం అసంభవం. ఆలస్యం చేస్తే ప్రమాదం తప్పదు. ఆలస్యంగా మరీ తక్కువగా ఇవ్వడం వల్ల ఫలిత మేమవుతుందో ఐర్లాండు మనకు స్పష్టపరిచింది. దాన్ని మనం మరచిపోరాదు.

"1948 జూన్‌కు అధికారం అప్పగిస్తామనడం విశిష్టమైన నిర్ణయం. కాని మనం ఎప్పటికైనా అనేక ప్రయోజనాలతో, బంధనలతో భారతదేశంతో బద్ధులమయ్యే ఉంటాం" తర్వాత చర్చను రేపటికి వాయిదావేశారు.

భారత రక్షణ పేర బ్రిటన్ బేరం

కామన్సులో అట్లీ సమాధానం

లండన్, ఫిబ్రవరి 25

కామన్సుసభలో ఒక ప్రశ్నకు ప్రధాని అట్లీ ఇలా సమాధానమిచ్చాడు:

"1948 జూన్‌నాటికి అధికారాన్ని పూర్తిగా భారతీయులకు అప్పగించడమే మా ఉద్దేశం. ఆ తర్వాత విదేశదాడినుంచి దేశాన్ని రక్షించుకునే బాధ్యత భారత ప్రభుత్వానిదే.

"కామన్వెల్తులో ఇండియా ఉంటే అప్పుడు బ్రిటిష్ ప్రభుత్వానికీ, యునైటెడ్ కింగ్డంకూ ఉన్న సంబంధాలే మనకూ - ఇండియాకూ మధ్య వుంటుంది. ఇండియా కామన్వెల్తులో ఉండకూడదనుకున్నప్పటికీ భారత రక్షణగూర్చి బ్రిటన్‌కు చాల శ్రద్ధ వహించక తప్పదు.

"రక్షణవిషయంలో పరస్పర సహాయ సంప్రదింపులు జరపడానికి బ్రిటన్ సిద్ధంగా ఉంటుంది. కాని ఈ సంప్రదింపులు మిత్ర రాజ్య ప్రమాణికకు లోబడే ఉంటాయి."

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE